అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :98 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం 31 జనవరి 2026


## ఫిబ్రవరి 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...

**నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్**
**ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం**
**ఫిబ్రవరి 14న వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల**
**అదే రోజున వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్న మంత్రి అచ్చెన్నాయుడు**
**దాదాపు నాలుగు వారాల పాటు కొనసాగనున్న సమావేశాలు**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. 16వ శాసనసభ ఐదో సమావేశాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అసెంబ్లీ సమావేశాలపై నోటిఫికేషన్ జారీ చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం 10 గంటలకు అమరావతిలోని వెలగపూడిలో ఉన్న అసెంబ్లీ హాలులో ఉభయ సభలను (శాసనసభ, శాసనమండలి) ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడంతో ఈ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం, సభలో ఆయనకు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఫిబ్రవరి 12న ఈ తీర్మానంపై చర్చ ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇస్తారు. ఈ సమావేశాల్లో అత్యంత కీలకమైన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 14న



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు. దాదాపు నాలుగు వారాల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం పొందడం ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం.

## అన్ని రంగాల్లో ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమే లక్ష్యం

**కాకినాడ జేఎన్టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం**
**పాదయాత్ర అనుభవాలు ప్రభుత్వంలో అమలు చేస్తున్నామన్న యువనేత**
**నైతిక విలువల కోసం చాగంటిని సలహాదారుగా నియమించామని వెల్లడి**



4

## పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**-గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసిందని విమర్శలు**
**-వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణ**
**-ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టీకరణ**

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను



4

ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కల్యాణ్ కోరారు. శుక్రవారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

## లడ్డూ వివాదంపై చంద్రబాబు క్లారిటీ ఇవ్వాలి

**తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు లేదని ల్యాబ్ నివేదికలు తేల్చాయన్న సజ్జల**
**సీఎం చంద్రబాబు తన ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్**
**భక్తుల మనోభావాలను దెబ్బతీసినందుకు బాబు బాధ్యత వహించాలని వ్యాఖ్య**
**తమ హయాంలో నెయ్యి కొనుగోలులో నాణ్యత పెంచామని వెల్లడి**
**రాజకీయ దురుద్దేశంతోనే లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపణ**

తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు కలిపారంటూ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టత ఇవ్వాలని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తమ పార్టీ హయాంలో లడ్డూలో జంతు కొవ్వు వాడారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేదా ల్యాబ్ నివేదికల నేపథ్యంలో ఒక నిర్దిష్ట ప్రకటన చేయాలని ఆయన కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తిరుపతి లడ్డూలో ఎలాంటి జంతు కొవ్వు లేదని ల్యాబ్ నివేదికలు స్పష్టంగా తేల్చి చెప్పాయని సజ్జల అన్నారు. ఈ అంశంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని, దీనిని తీవ్రంగా పరిగణించాలని అన్నారు. ముఖ్యమంత్రి వంటి ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి, ఇంత బాధ్యతారహితమైన ప్రకటన చేసినందుకు ఆయనను నిలదీయాలని పేర్కొన్నారు. రెండు జాతీయ ప్రయోగశాలల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా సిట్ ఇచ్చిన రిపోర్ట్‌లో లడ్డూలో జంతు కొవ్వు లేదని తేలిందని, అయినా ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో అప్పటి టీటీడీ చైర్మన్ లేదా బోర్డు సభ్యుల ప్రమేయం ఉన్నట్లు సిట్ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని సజ్జల గుర్తుచేశారు. ఇది తమకు క్లీన్‌చిట్ లాంటిదని, ఈ ఆరోపణలు న్యాయపరమైన పరిశీలనకు లోబడి ఉంటాయని తెలిపారు. వాస్తవాలు అంగీకరించకుండా, చంద్రబాబు, ఆయన ప్రచార యంత్రాంగం ఇప్పటికీ తమ



తప్పును కప్పిపుచ్చుకోవడానికి 2019-24 మధ్య కాలంలోనే అవకతవకలు జరిగాయని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు వ్యాఖ్యల వల్లే ఈ మొత్తం విచారణ మొదలైందని, భక్తుల మనోభావాలు దెబ్బతిన్నందున ఆయన దీనిపై కచ్చితంగా వివరణ ఇవ్వాలని సజ్జల అన్నారు. "నెయ్యి సేకరణకు సంబంధించి ఇప్పటికే ఒక పటిష్టమైన వ్యవస్థ ఉంది. మేము దానిని మరింత మెరుగుపరిచాం. నాణ్యతా నియంత్రణ చర్యలను కఠినతరం చేసి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను తిరస్కరించాం. వ్యవస్థలో ఆధునికతను తీసుకొచ్చాం. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం 2019-24 కాలాన్ని, కొన్ని లావాదేవీలను మాత్రమే ఎంచుకుని విమర్శించడం వారి రాజకీయ దురుద్దేశాన్ని స్పష్టం చేస్తోంది. ఆ కంపెనీలు, కాంట్రాక్టర్లు అంతకు ముందు నుంచే ఉన్నారు. పేర్లు మారినా, సరఫరాదారులు వారే" అని సజ్జల వివరించారు.



## పేదల అభ్యున్నతికే 'పీ4'

**పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి: సీఎం చంద్రబాబు**
**గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు**
**ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి**
**రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం**

4

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు.



# చెంపలేసుకొని చేసిన పాపాన్ని అంగీకరించకుండా.... నిస్సిగ్గుగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిపై విమర్శలా? : ప్రత్తిపాటి

- పాలు లేని నెయ్యి.. అభివృద్ధి రహిత రాష్ట్రం.. మోసకారీ సంక్షేమం... హానికారక మద్యం..ఇవే జగన్ ఘనతలు : ప్రత్తిపాటి
- జగన్ మీడియా.. వైసీపీనేతలు అవాస్తవాలతో తిరుమల పవిత్రతను పలుచన చేస్తూ కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు : ప్రత్తిపాటి
-హిందువుల మనోభావాలు మంలా జగన్ కల్తీ నెయ్యి పాపానికి ఒడిగట్టారు: ప్రత్తిపాటి
-కల్తీనెయ్యి పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకే వైసీపీ ఎదురుదాడి : ప్రత్తిపాటి
- తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ సంప్రోక్షణ, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీమంత్రి.



చిలకలూరిపేట అక్షర విజేత

కల్తీనెయ్యి మహాపాపానికి ఒడిగట్టింది చాలక, నిస్సిగ్గుగా సొంతమీడియా.. వైసీపీనేతలతో జగన్ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా దుష్ప్రచారానికి తెగబడ్డాడని, తన పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు విచారణాసంస్థలు, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిపై నిందలేస్తూ విషప్రచారం చేయిస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పట్టణంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ సంప్రోక్షణ, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.. దేవాలయ శుద్ధి అనంతరం విలేకరులతో మాట్లాడారు. తర్వాత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య నాయకులు, కూటమినేతలతో బాపూజీ చిత్రపటానికి ప్రత్తిపాటి నివాళులు అర్పించారు.

కల్తీనెయ్యి మహాపాపం నుంచి తప్పించుకునే వైసీపీ ప్రయత్నాలు.. ఆ పార్టీ క్రిమినల్ రాజకీయాల్లో భాగం పరమ పవిత్రమైన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్న వారికి ఎప్పటికీ భవిష్యత్ ఉండదని, అందుకు ప్రత్యక్ష నిదర్శనాలు ఎన్నోఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. కల్తీనెయ్యి మహాపాపాన్ని ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేయడం వైసీపీ క్రిమినల్ రాజకీయాల్లో భాగమేనన్నారు. సిట్ స్పష్టంగా హానికారక రసాయనాలు, ఇతర విషపూరిత కెమికల్స్ తో తిరుమల లడ్డూలు తయారుచేశారని ఆధారాలతో సహా స్పష్టంగా సుప్రీంకోర్టు కు సమర్పించిన నివేదికపై వైసీపీ వక్రభాష్యాలు చెబుతోందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. పాలు లేని నెయ్యి.. అభివృద్ధి రహిత రాష్ట్రం.. మోసకారీ సంక్షేమం... హానికారక మద్యం..ఇవే జగన్ ఐదేళ్ల పాలనా ఘనతలన్నారు.

తప్పు ఒప్పుకొని లెంపలేసుకోకుండా.. కూటమిపై ఎదురుదాడి చేస్తున్నారు

చేసిన తప్పు ఒప్పుకొని లెంపలేసుకోకుండా.. కూటమిప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకొని జగన్ విషప్రచారం చేయిస్తున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. కల్తీనెయ్యి వినియోగించారని సిట్ విచారణలో తేలినా కూడా వైసీపీ నేతలు తామే పాపం ఎరుగమన్నట్టు నీతివాక్యాలుమాట్లాడటం సిగ్గుచేటన్నారు.

బాపూజీ త్యాగనిరతి, అహింసామార్గం భారతావని



ఎప్పటికీ మరువదు

పూజ్య బాపూజీ త్యాగనిరతి, అహింసా మార్గాన్ని భారతజాతి ఎప్పటికీ మర్చిపోలేదని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన సాగించిన పోరాటం చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటుందని ప్రత్తిపాటి కొనియాడారు. గ్రామస్వరాజ్య సాధనలో భాగంగా ఆయన చేసిన కృషి నిరుపమానమని చెప్పారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని కూటమిప్రభుత్వం ఆచరణసాధ్యం చేస్తోందని, పల్లెల ప్రగతికి నిరంతరం పాటుపడుతోందన్నారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, కనమర్లపూడి రమేష్, కొత్త కోటేశ్వరరావు, డాక్టర్ సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థులను కులం పేరుతో దూషించినటువంటి

## - స్కూల్ అసిస్టెంట్ టీచర్ హై రాజు మరియు హెచ్ఎం నాగభూషణ్ రెడ్డిల పై చర్యలు తీసుకోవాలి

## -కెవిపిఎస్. మండల ప్రధాన కార్యదర్శి. ఎస్. తిమ్మన్న కార్యదర్శి సుమల అంటోనీ డిమాండ్

అక్షర విజేత ఎమ్మిగనూరు:

ఎమ్మిగనూరు మండలంలోని కడివెల్ల గ్రామానికి చెందిన విశ్వరాజు ం/శీ చంద్ర వివర్స్ కాలనీ స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పట్ల అదే స్కూల్లో టీచర్ గ పని చేస్తున్నటువంటి హై రాజు మరియు హెచ్ఎం నాగభూషణ్ రెడ్డి. పైన చర్యలు తీసుకోని వారిద్దరు పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేయాలని. కె .వి. పి. ఎస్. మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న ఉపాధ్యక్షులు సుమాల ఆంటోని రాజా కలుగొట్ల రమేష్ డిమాండ్ చేశారు. అనంతరం వారికి. కె వి పి ఎస్. ఆఫీస్ నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం వచ్చి నేటికీ 77 సంవత్సరాలు అయినప్పటికీ విద్యార్థులకు క్రమశిక్షణ ఇవ్వాల్సిన ఉపాధ్యాయులే దళితుల పట్ల కులవ్యక్ష అంటరానితనం చూపిస్తున్నారంటే ఇలాంటి టీచర్లు ను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. చొరవ తీసుకొని తక్షణమే వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో.. కె వి. పి. ఎస్.నాయకులు యస్ రాముడు , గర్జి ప్రసాద్, గంగన్న తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేద్దాం.

## పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ

రామకుప్పం,అక్షరవిజేత :–

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలను విజయవంతం చేద్దామని, శనివారం తుమ్మిసి వద్ద పాల్గొంటున్న బహిరంగ సభలో రామకుప్పం మండలం నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు మరియు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ,మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పత్ర నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం రామకుప్పంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో వారు ప్రసంగిస్తూ మూడు రోజులపాటు జరగనున్న కుప్పం నియోజకవర్గ పర్యటనలో పార్టీ శ్రేణులు అందరూ విరివిగా పచ్చ చొక్కాలు మరియు తమ గుర్తింపు కార్డులను ధరించి క్రమశిక్షణగా మెలిగి పార్టీ పెద్దల మన్ననలు పొందే విధంగా ఉండాలని కోరారు, ముఖ్యంగా అన్ని కార్యక్రమాలలో మహిళలు మరియు యువత ఎక్కువ శాతం పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన గురప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామగౌడ, మండల ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ మాజీ వైస్ ఎంపీపీ చిన్నకృష్ణ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు ముఖ్య నేతలు సీతాపతి ,చలపతి, రామమూర్తి, శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణప్ప, కృష్ణ నాయక్, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సింగల్ విండో చైర్మన్



మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, నాగభూషణం, కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ తెలుగు యువత ప్రధాన కార్యదర్శిలు అలివేలు శ్రీనివాసులు, అవినాష్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ, వెంకటాచలం, ఐటీడీపీ భాస్కర్ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్సనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలి

## . ఎస్. టి. యూ. దశలవారి ఆందోళనల్లో భాగంగా వినతిపత్రం సమర్పించుట గురించి,

అక్షర విజేత మంత్రాలయం:

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ (ఎస్.టి.యు) 3 దశల పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది. మొదటి దశలో జనవరి 30న మండల తహసిల్దార్లకు వినతిపత్రాల సమర్పణ, కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు . ఎస్ టి యూ. దశలవారి ఆందోళనల్లో భాగంగా వినతి పత్రాన్ని మంత్రాలయం మండలం తహసిల్దార్ కు సమర్పించడం జరిగింది. జీవన వ్యయం నిరంతరం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, మా న్యాయమైన డిమాండ్ల అమలు అత్యవసరమైంది.

మా న్యాయమైన డిమాండ్లు:

1. వెంటనే 12వ వేతన సవరణ సంఘంను ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి మంజూరు చేయాలి.
2. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు పే స్లిప్పులో చూపించి వెంటనే చెల్లించాలి.
3. సిపిఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను అమలు చేయాలి.
4. కేంద్ర ప్రభుత్వ మెమో నెం. 57 మేరకు 2004 సెప్టెంబర్ ×కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు మరియు ఇతర శాఖల ఉద్యోగులకు .ఓ పి ఎస్.ను తక్షణమే అమలు చేయాలి.
5. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఉద్యోగ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌకర్యాలు చెల్లించాలి.
6. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలి.

పై అంశాలన్నీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జీవన భద్రతకు సంబంధించినవిగా ఉండటంతో, వీటిపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ రామచంద్ర మండలాధ్యక్షుడు తిమ్మన్న, సీనియర్ నాయకులు వీరేశ్, బసవరాజు, శీలప్ప ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు





# లింకు రోడ్లను అభివృద్ధి చేస్తాం

## -ఎ ఏం సి చైర్మన్ చాపల మంగాబాయి రమేష్

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్న లింక్ రోడ్లను అభివృద్ధి చేస్తామని తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల మంగాబాయ్ రమేష్ పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రెండవ సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వ. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సహాయ సహకారాలతో వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడకు వచ్చే రైతులకు సౌకర్యాలను కల్పిస్తామని, ముఖ్యంగా మంచినీటి సదుపాయం సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణాన్ని తాను డైరెక్టర్లు కలిసి శ్రమదానం చేసి శుభ్రపరుస్తామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే ప్రతి పుంత లింక్ రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇదే విషయమై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకి పలుమార్లు తెలియజేశామనీ చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను కమిటీ సభ్యులు కోరారు.

# పార్టీ గెలుపు కోసం పని చేయండి

## కార్యకర్తలకు వడ్డీ పిలుపు

తాడేపల్లిగూడెం (పెంటపాడు) అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రతి కార్యకర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాలని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ వడ్డీ రఘురామ్ నాయుడు పిలుపునిచ్చారు. పెంటపాడు మండలం లో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కష్టపడి ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాంధీజీకి ఘన నివాళి

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నియోజవర్గ పార్టీ కోఆర్డినేటర్ వడ్డీ రఘురామ్ నాయుడు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసను ఆయుధంగా సత్యాన్ని మార్గంగా చేసుకుని దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్రం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాకుండా యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శాలను జీవితాల్లో ఆచరించడమే వారికి ఇచ్చే నిజమేనా నివాలని అన్నారు. కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, వైసిపి నాయకులు మాకరాజు సతీష్, పట్నాల గణపతి, బూడి ప్రసాద్, గుండుమొగుల బ, తానేటి అజయ్, రాంబాబు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 5వేలు అందజేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ కన్వీనర్ ఎస్. దేవ సహాయం. ఆనంద్ చైతన్య, కె .అదేన్న సుమల అంటోనీ



అక్షర విజేత ఎమ్మిగనూరు:

కౌతాళం మండలం, గుడి కంబాళి గ్రామంలో నిర్మించ తలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఎమ్మిగనూరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి తరఫున కమిటి కన్వీనర్ యస్.దేవసహాయం, కో– ఆర్డినేటర్స్ కదిరికోట ఆదెన్న, జి. ఆనంద్ చైతన్య మాదిగలు శుక్రవారం గుడికంబాళి గ్రామ అంబేద్కర్ విగ్రహ కమిటి సభ్యులకు రూ.5 వేలు అందజేశారు.2026 ఫిబ్రవరి 8న జరుగు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకతీతంగా దళిత,గిరిజనులు పెద్ద ఎత్తున తరలి రావాలని కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, సుమాల అంతోని, గుడి కంబాళి అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ముదకప్ప, అంప య్య,విజయ్ కుమార్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు జిల్లా కోసం 27వ రోజుకు కొనసాగిన దీక్షలు

## -ఎమ్మిగనూరు జిల్లా అయ్యేంతవరకు పోరాటం ఆగదు సుమల చార్లెస్ డిమాండ్

అక్షర విజేత ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు జిల్లా కావాలంటే ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో 27వ రోజు నిరాహార దీక్షలు విజయవంతమైనవి. జిల్లాల పునర్విభజన అంశం తెరమీద కొస్తే మొదటగా ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని పరిశీలించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏమాత్రం ఎమ్మిగనూరుకు అన్యాయం జరిగిన సహించేది లేదని ప్రభుత్వాన్ని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఐదు నియోజకవర్గాల జిల్లా అర్హతలలో ఎమ్మిగనూరు మొదటి స్థానంలో ఉందని ముఖ్యంగా ప్రభుత్వానికి ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని ఇప్పటికే నిర్మితమైన భవనాలు మరియు వేల ఎకరాల ప్రభుత్వ భూములు తాగు మరియు సాగునీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యంగా పర్యాటక కేంద్రం మంత్రాలయం పక్కనే ఉండటం దైవదర్శనానికి వచ్చే వేలాదిమంది భక్తులు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వీఐపీలు విశ్రాంతి తీసుకోవడానికి ఎమ్మిగనూరు అనువైన ప్రాంతమని ఇక్కడ వసతి గృహములు ఏర్పాటు చేసిన ఎక్కడా లేని ఈ మంచి వాతావరణానికి ముగ్దులు అవుతారని జేఏసీ నాయకులు తెలిపారు. ఎమ్మిగనూరును గుర్తించకపోతే రాజకీయ పార్టీలను కూడా ఎమ్మిగనూరు ప్రజలు కనుమరుగు చేస్తారని జెఏసి



నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాజేష్ రంగయ్య చిన్ని ప్రసాద్ చార్లెస్ గోవిందమ్మ బతకమ్మ రాజోలప్ప నాని రాము భాష తదితరులు పాల్గొన్నారు.

# పని చేయమని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్న పెసలదిన్నె పంచాయతీ సెక్రెటరీ

అక్షర విజేత ఎమ్మిగనూరు:

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె పంచాయితీ గార్లదిన్నె గ్రామంలో రెండు నెలలుగా డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయటం లేదని రెండు రోజుల క్రితం ఆర్ యు ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలోపత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది దీనికి వ్యతిరేకంగా పెసలదిన్నె పంచాయతీ సెక్రెటరీ ఇచ్చినటువంటి పత్రిక ప్రకటనలు రెండు నెలల నుండి డ్రైనేజీ కాలువల పూడికను తీస్తున్నామని అవన్నీ అవాస్తవమని మేము ప్రతిరోజు డ్రైనేజీ కాలువలు తీపిస్తున్నామని ఆయన చెప్పడం జరిగింది ఈరోజు వివిధ విద్యార్థి సంఘాలు. ఆర్. పి.ఎస్.ఎఫ్,. . ఆర్. ఎ. వి.ఎఫ్. ఉద్యమానికి మద్దతుగా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కృష్ణ, అఫ్రిది , కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె పంచాయితీ గార్లదిన్నె గ్రామంలోసమస్యలు తీర్చాల్సినటువంటి ఒక పంచాయతీ సెక్రటరీ ప్రజలైన ప్రజల సమస్యల కోసం నిత్యం పోరాడే మాతో వాగ్వాదం చేయడం సరికాదని సమస్య ఉందని పత్రిక ప్రకటన రూపంలో కూడా చెప్పుకునే స్వాతంత్రం కూడా లేదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఆ గ్రామంలో ఉన్న సమస్యను చెప్పుకోవాలంటే కూడా ఆయన పర్మిషన్ కావాలా ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించిన వారిపైనే బెదిరింపులకు పాల్పడడం ఏంటి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఉద్యమానికి మద్దతు ఇస్తు అందరం కలిసి అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునే వరకు మేము పోరాడుతామని వారు అన్నారు ఈ సందర్భంగా గార్లదిన్నె గ్రామస్తుడు మరియూ ఆర్ .యు. ఎస్. ఎఫ్.. రఘునాథ్ గ్రామంలో రెండు నెలల నుండి డ్రైనేజీ కాలువలు తీయలేదని గతంలో పత్రికా ప్రకటన ఇవ్వడం దానికి స్పందించి మారసటి రోజున తుతో మంత్రంగా పంచాయతీ సెక్రటరీ పని వారిని పిల్లంపించుకొని కాలువల్లో ఉన్న పూడికను తీసి తీయక ఫోటోల కోసం మాత్రమే వారిని పిలంపించుకున్నారని దీని విషయమై నా పరిచయస్సుల్లో మా మిత్రుడితో నన్ను పిలింపించుకొని ఎమ్మిగనూరులో ఒక టీ స్టాల్ లో కూర్చొని గ్రామస్తుడు రఘునాథ్ అయిన నేను పంచాయతీ సెక్రటరీ ని ప్రశ్నించగా నాపైన ఎలా పత్రికా ప్రకటన ఇస్తావని నన్ను బెదిరించే ప్రయత్నం చేయడం జరిగింది నేను సార్ అది కాదండి మా ఊర్లో గత రెండు నెలల నుండి డ్రైనేజీ కాలువలు సమస్య ఉంది సార్ రెండు నెలల నుండి మీరు పట్టించుకోకపోయేసరికి పత్రిక ప్రకటనలు ఇయ్యాల్సి వచ్చింది అని చెప్పడం జరిగింది అంతటితో అయన నేను చేసేది ఇలాగని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని గంభీరంగా అరుస్తూ అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది ఇవే కాకుండా గ్రామంలో నెల నెలన్నర కిరితం వీధి బలుపులు వేయడం జరిగింది అరకొర ఒక స్తంభానికి వేసి ఒక స్తంభానికి



వేయకుండా ఉండడం జరిగింది ఇవే కాకుండా గ్రామంలో మూడు నాలుగు రోజులకు ఒకసారి త్రాగునీరు రావడం జరుగుతుంది ఎక్కడో ఒకచోట పైప్ లైన్ కట్ అయింది అనుకో వారం రోజులకు కూడా నీరు వచ్చేటటువంటి పరిస్థితి లేదు వివిధ సమస్యలతో గ్రామ ప్రజలు అల్లాడిపోతున్నారు దీనిపైన పత్రిక ప్రకటన రూపంలో ప్రశ్నిస్తే మాపై బెదిరింపులకు పాల్పడడం సరికాదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా పై అధికారులు ఈ సమస్యపై స్పందించి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై విచారణ జరిపి ప్రజలతో ఎలా నడుచుకోవాలో తెలియనటువంటి పెసల దీన్నే పంచాయతీ సెక్రెటరీ ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని సంఘాలను కలుపుకొని

మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు




# అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం- ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేస్తామని, ఇల్లులేని వారందరికీ ఇళ్ళు నిర్మించి ఇస్తామని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొని ప్రజలనుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండాచూస్తామని చెప్పారుగోదావరి జలాలు కాలుష్యం కాకుండా ప్రజలందరూ బాధ్యత వహించాలనిన్నారు. పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం త్వరలో చేపడతామని, వేసవిలో మంచినీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుపతి ప్రసాదంలోకల్తీ జరిగిందని సీట్ నివేదిక ఇచ్చినప్పటికీ వైసీపీ నేతలు బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని విమర్శిం చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని, వివిధ విభాగాలకు చెందిన అధికారులందరూ అందుబాటులో ఉంటారని అన్నారు. కార్యక్రమం లో తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో, మున్సిపల్ కమిషనర్ యేసుబాబు, ఎమ్మార్వో సునీల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# నాణ్యత తగ్గకుండా సకాలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడండి : ప్రత్తిపాటి

**- రూ.20 లక్షలతో నిర్మించే సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి**





చిలకలూరిపేట అక్షర విజేత

పట్టణంలోని 25 వ వార్డులో నిర్మించతలపెట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ప్రత్తిపాటి స్థానిక కూటమినాయకులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్లు, డ్రెయిన్లు రోజుల వ్యవధిలోనే పూర్తికావాలని, దగ్గరుండి పనులు పర్యవేక్షించాలని ప్రత్తిపాటి మున్సిపల్ అధికారుల్ని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా సకాలంలో రోడ్లు, డ్రెయిన్లు పూర్తిచేస్తేనే గుత్తేదారుకు బిల్లులు చెల్లించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 12వ పిఆర్సి కమిషన్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

రామసముద్రం అక్షర విజేత జనవరి 30 ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి 30% ఐ ఆర్ మంజూరు చేయాలని ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి రామసముద్రం అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు ఈరోజు సాయంత్రం రామసముద్రం తహసిల్దార్ అజారుద్దీన్ గారికి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై మెమరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టియు నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు. ఫిబ్రవరి నెల 10వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అలాగే ఫిబ్రవరి 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 2023 జూలై నెల నుంచి 12వ పిఆర్సిని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు కనీసం కమిటీని కూడా నియమించకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ పద్ద వేల కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని కోరారుసిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ . ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆర్థిక కార్యదర్శి సురేష్ రాష్ట్ర కౌన్సిలర్ సుబ్బారెడ్డి మండల మహిళా కన్వీనర్ కుసుమ అన్నమయ్య జిల్లా నాయకులు అనిల్ కుమార్, నరసింహులు, జగన్నాథ్ రెడ్డి మహిధర్ రావు ప్రకాష్ రెడ్డి, సోమశేఖర్, వెంకట ప్రసాద్ , చంగల్రాయ చారి, కేశవకుమార్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో బాలింతలకు బేబీ కిట్స్ పంపిణీ

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత : ఏలేశ్వరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు హెల్పింగ్ యూత్ సభ్యుడు రామ్ లాల్ ఆర్థిక సహకారంతో బేబీ కిట్స్,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మాట్లాడుతూ గాంధీజీ 78వ వర్ధంతి సందర్భంగా హెల్పింగ్ యూత్ సభ్యులు బాలింతలకు బేబీ కిట్స్, పండ్లు పంపిణీ చేశారని, హెల్పింగ్ యూత్ సభ్యులు చేస్తున్న సేవలు అమోఘమని,కోవిడ్ సమయంలో



ఆసుపత్రికి అనేక సేవలు అందించారని ఆమె అన్నారు. అనంతరం హెల్పింగ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆసుపత్రిలో బాలింతలకు బేబీ కిట్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, భవిష్యత్తులో హెల్పింగ్ అనేక సేవలు చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ సభ్యులు సభ్యులు ఎస్కే అలీషా, మద్దుల స్వరూప్, బండి కోటి, పర్వత శివ, ఆసుపత్రి సిబ్బంది చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి.

అక్షర విజేత. దేవరపల్లి

గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు అన్నారు దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో సిహెచ్ నాగార్జున్ రావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల పనితీరును సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ నాగార్జునారావు. వైస్ ఎంపీపీలు కే అరుణ. ఎస్ సుబ్బారావు. ఆఫీస్ సూపర్నెంట్ శాంతి. వివిధ శాఖలకు చెందిన అధికారులు సర్పంచులు. ఎంపీటీసీలు. పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# గొల్లపూడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీకి ఘన నివాళులు

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత:పట్టణంలోని షిరిడి నగర్ లో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద గాంధీజీ 78వ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు,సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాగు రాజేష్ మాట్లాడుతూ గాంధీజీ కష్టపడి స్వతంత్రం తీసుకొచ్చారు కాబట్టి మనం ఎంతో స్వేచ్ఛగా బతుకుతున్నామని స్వతంత్ర ఉద్యమంలో అయన చేసిన సేవలు మరువలేనని కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాలని కోరుకుంటున్నాం అన్నారు. అనంతరం గొల్లపూడి త్రిమూర్తులు మాట్లాడుతూ గాంధీజీ వర్ధంతిని గత ఐదు సంవత్సరాలుగా నిర్విరామంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే గాంధీజీ,పొట్టి శ్రీరాములు కార్యక్రమాలను ఆర్యవైశ్య సోదరులు అందరూ కలిసి చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగల్లపాటి కామేష్,వూర నానాజీ,రతిక్రింది సతీష్,పులవర్తి శ్రీను,అనంతపల్లి శ్రీను,సొల్లేటి నరసింహ,వాగు వెంకనబాబు(లలిత),వాగు బద్రిస్,దేవకీ హరికృష్ణ,వెలంపల్లి మురళి,ముమ్మిడిశెట్టి మణికంఠ,ఆర్యవైశ్య పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# నాదెండ్ల మండలం గణపవరం లో ఒక వ్యక్తి ఆత్మహత్య

గణపవరం అక్షర విజేత



గణపవరం లోని పాత బెల్జియం కంపెనీలో ఐరన్ రాడ్డుకు కేబుల్ వైర్ తో ఉరి వేసుకుని ఆత్మహత్యశుక్రవారం తెల్లవారిన ఉరి వేసుకున్నట్లు తెలిపిన స్థానికులుసంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహం పరిశీలనసెల్ ఫోన్ వెనక పేరును గుర్తించి మృతుడి పేరు అరుణ్ గా గుర్తించిన పోలీసులుపూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# కొండవీడు ఉత్సవాలకు భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన పల్నాడు ఎస్పీ..

కొండవీడు అక్షర విజేత

పల్నాడు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ బి.కృష్ణారావు రాబోయే కొండవీడు ఉత్సవాల (ఫిబ్రవరి 7, 8) నేపథ్యంలో కొండవీడు కోటను శుక్రవారం అధికారికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ కోట పరిధిలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు,చెరువులు, హెలిప్యాడ్, ప్రజల రాకపోకల మార్గాలు తదితర కీలక ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతతో పాటు శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు, ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ సబ్–ఇన్‌స్పెక్టర్‌కు ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా:

ఉత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతమైన నియంత్రణ చర్యలు చేపట్టాలి. పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాల క్రమబద్ధ నిలుపుదలకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు. ప్రమాదకర ప్రాంతాల వద్ద ప్రజలు వెళ్లకుండా భద్రతా చర్యలు. చెరువులు, లోతైన ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు, నిరంతర నిఘా. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత. అత్యవసర పరిస్థితులకు ముందుగానే ఏర్పాట్లు. డ్రోన్‌ల ద్వారా పెట్రోలింగ్. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు పటిష్టం చేయాలని ఆదేశించారు. ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా జరిగేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు.



# పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, “కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి“ అని అన్నారు. గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. “గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు“ అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికే ‘పీ4‘

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, “సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం“ అని ప్రశంసించారు.

పేదల అభ్యున్నతికే ‘పీ4‘

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను ‘పీ4‘ (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. “కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి“ అని పిలుపునిచ్చారు.

అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా

రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. “గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో ‘క్వాంటమ్ వ్యాలీ‘కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళుతున్నాం“ అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

ఆరోగ్య సేవల్లో ‘సంజీవని‘ విప్లవం

టెక్నాలజీని ఉపయోగించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ‘సంజీవని‘ ప్రాజెక్టును ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. “ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలందరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం. ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టు పూర్తయింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తాం. 2026 నాటికి 72 లక్షల మంది రోగుల డేటాను సేకరించి, రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. త్వరలో ఎయిర్ అంబులెన్సులు, 2026 నాటికి డ్రోన్ అంబులెన్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం“ అని వివరించారు.

దాతృత్వానికి నిలువుటద్దం

గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కేంద్రంలో మొత్తం 600 పడకలు ఉన్నాయి. కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకు విరాళాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ గవిని ఉమాదేవి (రూ.22 కోట్లు), నళిని–వెంకట్ తేళ్ల (రూ.8 కోట్లు) సహా పలువురు దాతలు భారీగా విరాళాలు అందించారు. నాట్కో ఫార్మా కూడా వివిధ అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమే లక్ష్యం

“ప్రభుత్వంలోకి రావడంతోనే మా పని పూర్తికాలేదు, అసలు పని ఇప్పుడే మొదలైంది“ అంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో ‘హలో లోకేశ్‘ పేరిట నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థిని ప్రాప్తి యాంకర్ గా వ్యవహరించారు. జీవితంలో తీసుకునే కొన్ని నిర్ణయాలే భవిష్యత్తును నిర్దేశిస్తాయని, తన జీవితంలో పాదయాత్ర అలాంటి కీలక నిర్ణయమని లోకేశ్ అన్నారు. పాదయాత్ర ద్వారా కోట్లాది మంది ప్రజలు, యువత ఆశలు, ఆకాంక్షలు, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించిందని తెలిపారు. ఆ యాత్రలో తాను ఎంతో నేర్చుకున్నానని, నాటి అనుభవాలనే ఇప్పుడు ప్రభుత్వంలో అమలు చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ ఆధారిత అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

ంచి సూచనలు స్వీకరించేందుకు, వారి మనోగతాన్ని తెలుసుకునేందుకు ఇకపై ప్రతినెలా విద్యార్థులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకుని, పాఠ్యప్రణాళిక మెరుగుదలకు ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు. సీఎస్ఆర్ తరహాలో పరిశ్రమలు కూడా పరిశోధనలకు నిధులు కేటాయించాలని ఆయన సూచించారు. మనం ఏ స్థాయిలో ఉన్నా నైతిక విలువలను మరవద్దని విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో నైతిక విలువలు నేర్పించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని తెలిపారు. ఆయనకు కేబినెట్ ర్యాంకు ఇచ్చినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి సదుపాయాలు తీసుకోవడం లేదని గుర్తుచేశారు. ‘అమ్మకు చెప్పలేని పని మనం చేయకూడదు‘ అనే చాగంటి మాట ఎంతో శక్తిమంతమైనదని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టాలన్న లక్ష్యంలో విద్యార్థులంతా భాగస్వాములు కావాలని, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని లోకేశ్ భరోసా ఇచ్చారు.

# ప్రజా దర్బార్ లో వచ్చిన అర్జీలను మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాం

## -మంత్రి సోదరుడు శివప్రసాద్

రేపల్లె . 30 1 26

రేపల్లె లో అనగాని ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద అర్జీలు స్వీకరించి వారి సమస్యలను మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సోదరులు అనగాని శివ ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం పాలకమండలి డైరెక్టర్ జీవీ నాగేశ్వరరావు రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్య నిర్వాహ క కార్యదర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు టిడిపి నాయకులు సూర్యరాజు వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం ఎన్వి ఉమామహేశ్వరరావు వై ధర్మతేజ చిరంజీవి సుబ్రహ్మణ్యం మల్లికార్జున రావు డి రవిశంకర్ సిహెచ్ సుబ్బారావు సిహెచ్ చంద్రబాబు నాగేశ్వరరావు వెంకటేశ్వరరావు అంకాలు వీరాంజనేయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన

రామసముద్రం అక్షర విజేత 30 ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని పశు వైద్యాధికారి పావని శుక్రవారంఊల పాడు గ్రామం నందు ఈ పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆమెతెలిపారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పశు వులకు పసుపు బీమా చేయించుకోండి వీధిలో ఉపయోగపడుతుందని 30 వేల నుండి లక్ష రూపాయల వరకు సబ్సిడీపై ప్రభుత్వము పాడి రైతులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అనంతరం బుటాక్స్ స్ప్రే 118 దూడలకు నట్టల నివారణ 24 ప్రథమ చికిత్సలు 14 గర్భకోశ వ్యాధులు 12 రైతులకు తగుచూచనలో సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ భాను ప్రకాష్ పశు సహాయకుల రవి కేశవులు రైతులు ప్రజలు పాల్గొన్నారు




# జీలుగుమిల్లి నుండి వంక వారి గూడెం బీటీ రోడ్డు పనులు ప్రారంభం

## -శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## -నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజును అభినందిస్తున్న నియోజకవర్గ ప్రజలు

అక్షర విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం నుండి జీలుగుమిల్లి వరకు సుమారు రూ.1 కోటి 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శుక్రవారం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్డు మౌలిక సదుపాయాలు ఎంతో కీలకమని, ఈ బీటీ రోడ్డు నిర్మాణం ద్వారా వంకవారిగూడెం నుంచి జీలుగుమిల్లి వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు తమ్మన సాంబశివరావు, దుర్గారావు, పసుపులేటి ప్రసాద్, స్థానిక సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

అక్షర విజేత . దేవరపల్లి.

దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయము నందు మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కె.వి.కె.దుర్గారావు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో సిహెచ్ నాగార్జునారావు డిప్యూటీ ఎంపీడీవో కె.వి సత్యనారాయణ ఆఫీస్ సూపర్నెంట్ శాంతి. వార్డు సభ్యులు పి. రాంగోపాల్ ఎనర్జీ ఎస్ సిబ్బంది. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..



# ఎస్ టి యు పోరుబాట సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం



అక్షర విజేత . దేవరపల్లి

ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షన్ సిబ్బందికి ప్రభుత్వం నుంచి రావలసిన డి ఏ బకాయిలు మరియు పిఆర్సి కమిటీ ఏర్పాటుపై రాష్ట్ర ఎస్ టి యు టీచర్స్ యూనియన్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయానికి దేవరపల్లి మండల ఎస్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ శ్రీకృష్ణ, మండల ఎస్టీయూ అధ్యక్షులు కాటం బాబు ప్రధాన కార్యదర్శి సిరిసెట్టి ఈశ్వరరావు ఆర్థిక కార్యదర్శి షేక్ బాషా మహిళా కార్యదర్శి ప్రేమకుమారిజిల్లా అదనపు కార్యదర్శి కిరణ్ కుమార్ ఉపాధ్యక్షులు పంపన ధనలక్ష్మి ఉపాధ్యక్షులు రాంప్రసాద్ కార్యదర్శి శివ ప్రసాదు మురళీకృష్ణ పిల్లి అబ్బులు తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

